

## న్యాయవాదులకు బిల్లును ప్రవేశపెట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 27 (వుదయం జిల్లా ప్రతినిధి):**

న్యాయవాదులకు ప్రొటెక్షన్ కల్పించే బిల్లును చట్టసభలో ప్రవేశపెట్టాలని పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బిసి నాయకులు భీమనాధుని సత్యనారాయణ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు న్యాయవాదులకు ప్రొటెక్షన్ కల్పించే బిల్లును చట్టసభలలో ప్రవేశపెట్టి న్యాయవ్యవస్థను కాపాడాలని కోరుతూ భూపాలపల్లి కోర్టు ముందు నిరాహార దీక్షలు చేస్తున్న న్యాయవాదులకు పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ శుక్రవారం నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే శాసనసభ సభ పార్లమెంటులో న్యాయవాదులకు రక్షణ కల్పించే బిల్లును ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.



## కొప్పుల రాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం డీసీసీ అధ్యక్షులు

- **ఏడవ రోజు శిక్షణా తరగతులకు విచ్చేసిన అఖిల భారత ఎస్ సి, ఎస్ టి చైర్మన్, సి డబ్ల్యూ సి సభ్యులు కొప్పుల రాజు ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షులు నూతి**

**ఖమ్మం వుదయం బ్యూరో ఫిబ్రవరి 27**

సత్యనారాయణ గౌడ్ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా తరగతుల ఏడవ రోజున అతిదిగా హాజరైన కొప్పుల రాజు నుమర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు శిక్షణలో భాగంగా ఖమ్మం జిల్లా రాజకీయాలపై ప్రసంగించారు.




## మట్టి పాత్రలు ఆరోగ్యానికి మేలు

- **బయో సైన్స్ జిల్లా ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి**

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 27(వుదయం జిల్లా ప్రతినిధి):**

మట్టి పాత్రలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని బాలుర పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు, బయోసైన్స్ జిల్లా ఫోరమ్ అధ్యక్షుడు బి ప్రభాకర్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నలుగురు కుమ్మరి వారితో కుండల తయారీ విధానాన్ని విద్యార్థులకు స్వయంగా చూపిస్తూ సారే (చక్రం) తిరిగే విధానాన్ని ,కుండలు ఏ విధంగా తయారవుతున్నాయో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉద్దేశించి జిల్లా సైన్స్ అధికారి బి ,స్వామి మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైనటువంటి మట్టిపాత్రలు వాడాలని ,ప్రాచీన కాలంలో ఇంట్లో ప్రతి వస్తువు మట్టితో తయారుచేసిన వంట పాత్రలు,నీటిని నిలువ చేసే పాత్రలు ధాన్యమును నిల్వచేసే కాగులు పేర్పులు మొదలగు మట్టిపాత్రలు ఉపయోగించేవారని తెలిపారు.దీనివల్ల ప్రజలందరికీ మంచి ఆరోగ్యంతో పాటు కుటీర పరిశ్రమలు బలపడేవని అన్నారు.నేటి సమాజంలో మట్టి పాత్రలన్నీ కనుమరుగై అల్యూమినియం, స్టీలు ఇత్తడి పాత్రలు ప్రతి ఇంట్లో వాడుతున్నారని దీనివల్ల ఆ పాత్రలు కరిగి నరాల సంబంధిత వ్యాధులు వస్తున్నాయని ప్రజలు గ్రహించి ఇప్పటికైనా పాత రోజుల్లో లాగా మట్టి పాత్రలు వాడాలని అన్నారు.దీంతో కుమ్మరి వాళ్లకు ఉపాధి లభిస్తుందని,నిరాధరణకు గురౌతున్న ఎకో ఫ్రెండ్లీ చేతి వృత్తులను బలోపేతం చేసే దిశగా మేం చేసిన చిన్న ప్రయత్నం ఈ కుండల తయారీ, వాడకం ఇప్పుడున్న విద్యార్థులకు దాదాపు తెలియదని, వీరికి ప్రత్యక్ష అనుభూతితో కూడిన అవగాహన కల్పించే చిన్న ప్రయత్నమే మట్టి కుండల తయారి వర్క్ షాప్ అని ప్రభాకర్ రెడ్డి తెలిపారు.అనంతరం సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత అని ప్రతి ఒక్కరం ప్రకృతిని కాపాడాలని అన్నారు. వర్క్ షాప్ లో పాల్గొన్న పోతుగంటి రాములు, పెద్దపల్లి మల్లయ్య,పెద్దపల్లి మధునయ్య మరియు గణపురం రాజులు కుమ్మరి సారె తెచ్చి దానిపై కుండలు, గురుగులు, రొట్టె పెంకలు కూరగుండిలు చేస్తుంటే ఈ క్యాంపస్ లోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఆసక్తితో తిలకించారు.ఈ కార్యక్రమంలో, బాలికల పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు పి.సరిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.కళ్యాణి,ఉర్దూ పాఠశాల హెచ్ ఎం యాస్మిన్ కుమ్మరి వాళ్ళను లు శాలువాలతో సన్మానం చేశారు కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీజ సంతోష్, వార్డు సభ్యులు, అస్రార్ ఖురేషి ,చీర్లవంచా చంద్రశేఖర్ ,కొండపల్లి రాములు ,ముహమ్మద్ బిన్ అలీ ,ముహమ్మద్ నయీమోద్దీన్,నల్లబుగ్గ సమ్మయ్య, పడాల రాజమొగిలి తోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## నవీన్ నాయక్ ని మెచ్చుకున్న తల్లిదండ్రులు

**నర్సంపేట ఫిబ్రవరి 27 వుదయం ప్రతినిధి.**

నర్సంపేట మున్సిపాలిటీ 16వ వార్డు నాగుర్లపల్లె లోని అంగన్వాడి సెంటర్లో గత కొన్ని రోజులుగా బోరింగ్ పనిచేయకుండా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న కౌన్సిలర్ బానోతు నవీన్ నాయక్ సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి మున్సిపాలిటీ సిబ్బందికి తెలియచేసి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. అంగన్వాడి సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ లీడర్ ముప్పారపు గణేష్, పెరుమాండ్ల శేఖర్, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ గర్జన

### పేదల ఇళ్ల కూల్చివేతలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ హెచ్చరిక




ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, MLC తాత మధుసూదన్ ఈరోజు ఖమ్మంలోని తెలంగాణ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఖమ్మం వుదయం బ్యూరో ఫిబ్రవరి 27ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు పేదల గుడిసెలను కూల్చిన పాపం కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా తగులుతుంది. బాధితులను పరామర్శించేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు వస్తున్న తరుణంలో బాధితులు సమస్య చెప్పుకునేందుకు వెళ్ళొద్దంటూ బెదిరింపులు చేసిన కాంగ్రెస్ నాయకులు..కాంగ్రెస్ వస్తే పక్కా ఇల్లు వస్తుందని ఆశపడి కాంగ్రెస్కు ఓట్లు వేసిన పేద ప్రజలు పేడ్ ఆర్టిస్టులు అయ్యారా? నిరుపేదలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంఅసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి బోధన్ స్థలాల్లో కూడా పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రుల ఒత్తిడి మీదకే మరిచాడా..?

బిఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్న ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులకు ఖమ్మం జిల్లాలో బహిరంగ ప్రజా చర్చకు రావాలని సవాలు చేసిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్..మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వెలుగుమట్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. బాధితులను పరామర్శించేందుకు వచ్చిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పర్యటనను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అలాగే ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా మిత్రులకు జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వెలుగుమట్లలో జరిగిన ఘటన కేవలం కొద్దిమంది సమస్య కాదని, ఇది రాష్ట్రవ్యాప్తంగా పేదలు ఎదుర్కొంటున్న అన్యాయానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల కూల్చివేతలు, జీవనాధారాల నాశనం వంటి ఘటనలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు.

**కేటీఆర్ గారి హామీలు:**

* బాధితుల తరపున పూర్తి న్యాయపోరాటం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు వరకు వెళ్లాల్సి వచ్చినా ఖర్చులన్నీ పార్టీ భరిస్తుందని ప్రకటించారు.జాతీయ మరియు రాష్ట్ర మానవ హక్కుల సంఘాలకు ఫిర్యాదులు చేయనున్నట్లు తెలిపారు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ కమిషన్లకు కూడా విజ్ఞప్తి చేయనున్నట్లు వెల్లడించారు.

**పార్టీ ప్రభుత్వాన్ని కోరుతున్న ప్రధాన డిమాండ్లు:**

ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటమాడడం మానుకోవాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని, అవసరమైతే ప్రత్యక్ష పోరాటాలకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా నాయకులు RJC కృష్ణ, ఉప్పల వెంకటరమణ, బిచ్చల తిరుమల రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో

- **భూదాన్ భూముల విషయంలో కేటీఆర్ వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన బాలసాని లక్ష్మీనారాయణ ,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ కార్పొరేటర్ కమర్తపు మురళీ**

**ఖమ్మం వుదయం బ్యూరో ఫిబ్రవరి 27**



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేఖరుల సమావేశంలో శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ కార్పొరేటర్ కమర్తపు మురళీ లు మాట్లాడుతూ భూదాన్ భూములపై ప్రతిపక్షాలు తలా ఒకమాట చెపుతున్నాయన్నారు...పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ వాళ్ళు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన విమర్శించారు..జిల్లా మంత్రులను మూర్ఖులంటున్న కేటీఆర్ అతి పెద్ద మూర్ఖుడని ఆయన మండిపడ్డారు..గత BRS ప్రభుత్వం లో పరిష్కారం చేయకపోవడం వల్లే ఇప్పుడు ఈ విషయం రాద్ధాంతం అయిందని ఆయన అన్నారు..ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములకు పరిష్కారం చూపించబోతుందని ఆయన పేర్కొన్నారు..జిల్లా మంత్రులు పేదలకు వ్యతిరేకం కాదని ఆయన చెప్పారు.. ఇందిరమ్మ రాజ్యంలో వారు మంత్రులుగా ఉండి పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని ఆయన తెలిపారు. దళారుల మాటలు విని ఇక్కడ నివాసం ఉంటున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి ప్రభుత్వం మంచి దారి చూపించే ప్రయత్నం చేస్తోందని ఆయన చెప్పారు.. అర్హత ఉన్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.. ప్రతిపక్షలు ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ ఇలా పేద ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన చెప్పారు..మూడు సంవత్సరాలు ఇక్కడే ఉండండి అని BRS నాయకులు వచ్చి మోస పూరిత మాటలు చెపుతున్నారని వారిలాగా మోసం చేసే ప్రభుత్వం కాదని ఆయన అన్నారు..ఇళ్ళు కోల్పోయిన అర్హులైన పేదలకు ప్రభుత్వ స్థలంలోఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని ఆయన చెప్పారు.భూదాన్ భూముల్లో పేదల నుండి డబ్బులు వసూలు చేసిన వారిని శిక్షించాలని కలెక్టర్ ను కోరడం జరిగిందని పేర్కొన్ తదితర నాయకులు పాల్గొన్నారు..

## పింగిళిలో ఫిజిక్స్ ల్యాబ్ షో!

**కాజీపేట, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) :**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల అటానమస్ నందు భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా శుక్రవారం రోజున ఫిజిక్స్ ల్యాబ్ షో నిర్వహించడం జరిగింది. భౌతికశాస్త్రానికి సంబంధించిన కాంతి, ఎకోస్టిక్స్, విద్యుత్తు, ఎలక్ట్రో మాగ్నెటిజం, ఆధునిక భౌతిక శాస్త్రం, డిజిటల్ ఎలక్ట్రానిక్స్, మొదలైన వాటికి సంబంధించిన వివిధ ప్రయోగాలను కళాశాల విద్యార్థినులు మరియు అధ్యాపకులు ప్రయోగాలను చేసి, చూపించడం దౌట్స్ వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను కళాశాలకు ఆహ్వానించి వారికి ఈ ప్రయోగాలను చూపించి, వివరించడమే కాకుండా వాటి యొక్క మూలాలను కూడా వివరించడం జరిగింది. సందర్భంగా జులైవాడ ప్రభుత్వ హై స్కూలు 8వ , 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు, గురుకుల్ ద స్కూల్ విద్యార్థులు, ఇతర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఇందులో పాల్గొని ప్రయోగాలను చూడడమే కాకుండా, వారు కూడా చేసి ప్రయోగాలకు సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని నేర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ, ఫిజిక్స్ సబ్జెక్టు ను వినడం కంటే చూడడం, చూడడం కంటే ప్రయోగం చేసి నేర్చుకోవడం అనేది చాలా ఎక్కువగా అర్థమవుతుందని ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి భౌతిక శాస్త్ర విభాగాన్ని అభినందించారు. అదేవిధంగా కళాశాల భౌతిక శాస్త్ర విద్యార్థినులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా భౌతిక శాస్త్ర విభాగాధిపతి ఇ. కవిత మాట్లాడుతూ ప్రయోగాలు చేస్తూ నేర్చుకున్న విద్య సంపూర్ణతని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సుహాసిని, ఎకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. అరుణ, భౌతిక శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ పి. అరుణ, డాక్టర్ బి. మాధవి, డాక్టర్ జి. రేణుక, డాక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు, సత్యనారాయణ, ఇతర అధ్యాపక బృందము, కళాశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

- **ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు**

**రాయపర్తి వుదయం ప్రతినిధి:**

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కంది రశ్మి నివర్ష, డీఈవోగా గారె నితీష్,ఎంఈఓగా బొమ్మెర సాయి ప్రియ,కాంప్లెక్స్ హెచ్ఎం గా అయిత శివకృష్ణ, ఉపాధ్యాయని ఉపాధ్యాయులుగా నందిత ,లాస్య ,రుత్విక ప ప్రేమ్ చంద్,అయాన్ ,తేజ ,శాన్వి అశ్విత్ కుందన ,స్ఫూర్తి ,తస్లీమా, రోహిణి ,వీణ ,చైత్ర దీక్షిత్, సాయి చరణ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్, ఉపాధ్యాయులు స్వాతి ,శ్రీదేవి మురళి ,వివేక్ ,నరేష్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి వేడుక!

**సుబేదారి, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) :**

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సంతు సేవాలాల్ 287వ జయంతి వేడుకలను బంజారా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా ఏ ఆర్ శ్రీలత పాల్గొన్నారు. సభకు కళాశాల ఎన్జీవో నాయకుడు భూక్య రాజు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సంతు సేవాలాల్ సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.డాక్టర్ శేషు, డాక్టర్ మంద శ్రీనివాస్, డాక్టర్ చందులాల్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ రాజేష్ తమ ప్రసంగాలలో సేవాలాల్ ఆశయాలను స్మరించుకున్నారు. అధ్యక్ష ప్రసంగంలో భూక్య రాజు విద్యార్థులు సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.జయంతి సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.






## గ్రామ అభివృద్ధికి వార్డు సభ్యుల పాత్ర కీలకం

- **ముగిసిన రెండవ దప వార్డు సభ్యుల శిక్షణ శిబిరం.**
- **వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు పుస్తకాల పంపిణీ.**
- **మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత.**

**ఖానాపురం, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి):**

గ్రామం అభివృద్ధి చెందాలంటే వార్డు సభ్యుల పాత్ర కీలకమని మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రెండవ దఫ వార్డు సభ్యులకు గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు చేయవలసిన వివిధ రకాల అభివృద్ధిలో భాగంగా 19 సెషన్స్ లో 19 విభాగాలలో వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో తెలుపుతూ, గత ఐదు రోజులుగా రెండవ దప వార్డు సభ్యులకు శుక్రవారంతో శిక్షణ శిబిరం ముగిసినట్లు తెలుపుతూ శిక్షణ పూర్తయిన అనంతరం రెండోదప శిక్షణ శిబిరంకు హాజరైన వార్డు సభ్యులందరికీ సర్టిఫికెట్లను గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు చేయవలసిన పలు బాధ్యతలను నిర్వర్తించే పుస్తకాలను వార్డు సభ్యులకు పంపిణీ చేసినట్లు తెలుపుతూ, నూతన వార్డు సభ్యులకు గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీడీవో నూతన వార్డు సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ దఫ శిక్షణకు హాజరైన వార్డు సభ్యులు శిక్షణ ట్రైనర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మెరిట్ స్కాలర్షిప్ కు ఆరుగురు విద్యార్థులు ఎంపిక

- **ప్రిన్సిపాల్ కృష్ణమోహన్**

**తుంగతుర్తి ,వుదయం ప్రతినిధి, ఫిబ్రవరి 27:**

తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలం "వల్లాల ఆదర్శ పాఠశాల" విద్యార్థులు డిసెంబర్ 2025లో నిర్వహించిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలో "6గురు" విద్యార్థులు స్కాలర్షిప్ కు ఎంపికైనట్టు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపికైన విద్యార్థులు దర్శిష్ భార్గవ్ ,కడమంచి మహేష్,జాల నిహారిక, షేక్ సుమయ్య, మందుల శాశ్విత,గట్టిగోర్ల నేహాను ప్రిన్సిపాల్ తోపాటు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.



## గిరిజన రైతులకు తెలియకుండా దసలిపట్టు సమ్మేళనం..?

- **స్థానిక నాయకులకు లేని ఆహ్వానం**
- **నిలదీసిన సర్పంచ్ హసీనా బానో**
- **రైతుల శ్రేయస్సు కోసం మంత్రి శ్రీధర్ బాబు దృష్టి సారించాలి**

**జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 27 (వుదయం జిల్లా ప్రతినిధి):**



దసలి పట్టు కాయ పంట సాగు రైతులకు ,స్థానిక ప్రజాప్రతినిధులకు,నాయకులకు సమాచారం అందించకుండా దసలీ పట్టు పరిశ్రమ శాఖా ఆధ్వర్యంలో దసలి పట్టు రైతుల సమ్మేళనం నిర్వహించడం పై గిరిజన రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని దసలీ పట్టు శాఖా కార్యాలయంలో పట్టు పరిశ్రమ శాఖా ఆధ్వర్యంలో నిర్వహించిన దసలీ పట్టు రైతుల సమ్మేళనానికి గిరిజన రైతులను ఆహ్వానించకపోవడంతో పాటు తమ గ్రామ రైతుల అభివృద్ధికి తోడ్పాటు నందించేందుకు నిర్వహించే కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధిగా ఆహ్వానించక పోవడంపై సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ తోపాటు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పట్టు పరిశ్రమ శాఖ అధికారులను నిలదీశారు. తమ గ్రామ రైతుల తోడ్పాటునందించే బాధ్యత తమపై ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**తమకు ఎలాంటి ఆహ్వానం లేదు**

పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు రైతుల సమ్మేళనానికి తమకు ఎలాంటి ఆహ్వానం అందలేదని దసలి పట్టు రైతు గిరిజన సంఘం నాయకుడు కాల్నేని రాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా మహాదేవపూర్ మండలంలో మహాదేవపూర్ కేంద్రంగా పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసలి పట్టు పురుగుల పెంపకం పై ఆధారపడి దాదాపు వంద కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని అన్నారు. ఏటా తీసే పంటలు భాగంగా వర్షాకాలం పంటకు మూడు రూపాయల 50 పైసలు ఇస్తామని చెప్పిన అధికారులు మూడు రూపాయలు మాత్రమే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయంపై పట్టు పరిశ్రమ శాఖ జెడి ను అడిగామని వర్షాకాలానికి సంబంధించిన పంట డబ్బులు వచ్చాయని అన్నారు.కానీ స్థానిక అధికారులు రైతులకు వచ్చిన డబ్బులు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తూ రాలేదని సమాధానం ఇస్తున్నారని ఆరోపించారు. వర్షాకాల పంటకు సంబంధించిన మిగిలిన డబ్బులు కాటారం సబ్ డివిజన్లోని గూడూరు వీరాపూర్ మహాదేవపూర్ రైతులకు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇదిలా ఉంటే స్థానికంగా పెంచిన పట్టుపురుగుల నుండి వస్త్రాలు నేయాల్సిన కార్మికులు ఇతర వస్తువులను ఉపయోగించి వస్త్రాలు నేస్తున్నారని పూర్తిస్థాయిలో పట్టుపురుగులు ద్వారా వచ్చే వస్త్రాలు వేయడం ద్వారా పట్టుపురుగుల పెంపకం పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే అధికారులు ఎలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులను నష్టాలపాలు చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు అందాల్సిన ప్రభుత్వ ఫలాలను అందించడంలో అధికారులు విఫలమవుతున్నారని ఆగ్రహంతో ఆరోపించారు. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు దసలి పట్టు కాయ పంట సాగు రైతుల సమస్యలపై దృష్టి సారించి రైతులను ఆదుకోవాలని కోరారు ఇదిలా ఉంటే రైతులకు అవగాహన కల్పించడానికి నిర్వహించిన పట్టు రైతుల సమ్మేళనానికి రైతులను ఆహ్వానించకుండా నిర్వహించడంలో ఆంతర్యమేమిటో అధికారులకే తెలియాలి అని ప్రజలు అనుకుంటున్నారు.?

# పారిశుద్ధ్యంలో కోదాడకు అగ్రస్థానం లక్ష్యం

### వార్డు వార్డుకు దోమల మందు పిచికారీ ప్రారంభం



కోదాడ:ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి)కోదాడ పట్టణ పారిశుద్ధ్యానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట్‌రత్నం బాబు కోరారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు గోపిరెడ్డి నగర్‌లో కౌన్సిలర్ తుమ్మల నాగేంద్రమ్మతో కలిసి దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్యంలో కోదాడ పట్టణాన్ని జిల్లాలో అగ్రస్థానంలో నిలపడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పరిసరాల శుభ్రతతోనే ప్రజల ఆరోగ్యం కాపాడబడుతుందని పేర్కొన్నారు. అన్ని వార్డుల్లో దశలవారీగా దోమల మందు పిచికారీ నిర్వహిస్తున్నామని, సీజనల్ వ్యాధులను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వహించకుండా కౌన్సిలర్ల సూచనల మేరకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రావిళ్ల కృష్ణారావు, దేవమణి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్



జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి)రోడ్డు భద్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని భూపాల్ పల్లి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అన్నారు జనవరి నెలలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని 12 మండలాల విద్యార్థులచే నిర్వహించిన వ్యాసరగా పోటీలలో మహాదేవపూర్ మండలంలోని సూరారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఏ.ఉల్లాసన అనే విద్యార్థిని మహాదేవపూర్ మండలం నుండి విజేతగా రాణించింది దానిలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో విజేతగా రాణించిన ఏ. ఉల్లాసాన అనే విద్యార్థినికి జిల్లా విద్యాశాఖ అధికారితో పాటు ఆర్టీవో సుందర్లాల్ విద్యార్థినికి ప్రశంస పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ వ్యాసరచ పోటీల్లో విజేతగా రాణించిన విద్యార్థిని అభినందించారు నేటి విద్యార్థులే ఈ సమాజ నిర్మాతలని విద్యార్థుల ద్వారానే సమాజంలో మార్పుకు నాంది పలుకుతుందని విద్యార్థిని విద్యార్థుల ద్వారా సమాజంలో రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

# వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

### షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్



జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 27, రాయలసీమ సమయం ప్రతినిధి ::బాలికలు వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి అని షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ అన్నారు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు, మహాదేవపూర్ జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు విద్యార్థినీలు చదువు మీద దృష్టి పెట్టాలి, చెడు ఆలోచనలకు తావివ్వకూడదు. అపరిచితుల ఫోన్ కాల్స్ వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదు అని అన్నారు విద్యార్థులు సాధ్యమైనంత వరకు మొబైల్ ఫోన్ కి దూరంగా ఉండాలి అన్నారు. వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి అని విద్యార్థినిల భద్రతే షీ టీం లక్ష్యం అని తెలిపారు, అలాగే ఆడ పిల్లలు ఎక్కువగా తెలిసిన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఫిర్యాదుల కోసం సంప్రదించాల్సిన నంబర్లు షీ టీం వాట్సాప్ నెంబర్ 8712658162 అత్యవసర నెంబర్ టోల్ ఫ్రీ : 100/112 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ: 1930 సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన, పోక్సో చట్టం, బాలల రక్షణ చట్టాలు గురించి కూడా వివరించారు. ఆకతాయిలు నుంచి అమ్మాయిలు గౌరవంగా ఉండాలని, సమాజంలో బాధ్యతగా ఉంటూ నడవడికలో మార్పు తెచ్చుకోవలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థినిలు షీ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ దేవేంద్ర, కానిస్టేబుల్ శ్రీనివాస్, రజినీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతికి నాట్యం ప్రతీక

### కళారంగ అభివృద్ధికి యువత ముందుకు రావాలి ఎండి. సలీం షరీఫ్



కోదాడ ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి):పి.ఎం. శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో, స్పిక్ మేకే (ాఖఎఅ ఓంఅంజ) సంస్థ సహకారంతో భారతీయ సాంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు కళారంగం ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సాహిత్యం, సంగీతం, నాట్యం వంటి కళారంగాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. అభిరుచి ఉన్న వారు నాట్యరంగాన్ని వృత్తిగా ఎంచుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జాతీయ కళాకారిణి, డాక్టర్ కళామండలం రచితా రవి కేరళ సాంప్రదాయ నృత్యరూపం "మోహినియట్టం"ను అద్భుతంగా ప్రదర్శించారు. నాట్య భంగిమల ప్రత్యేకతలను వివరించి, కొన్ని భంగిమలను విద్యార్థుల చేత ప్రదర్శింపజేశారు. ఆమె నృత్య ప్రదర్శన విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవిని ప్రజల విశ్వాసానికి ప్రతీకగా భావించి కర్తవ్య నిర్వహణలో నిబతత్తో పనిచేయండి,

### అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ



నాగర్ ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి):)ప్రజలు నమ్మకంతో అప్పగించిన సర్పంచ్ పదవిని బాధ్యతగా నిర్వర్తించి ప్రజాదరణ పొందాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తేనే రాజకీయంగా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఆయన అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా ఐడిఓసీ సమావేశ మందిరంలో అచ్చంపేట నియోజకవర్గంలోని 5 మండలాల నూతన సర్పంచులకు జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొదటి రోజు శిక్షణ తరగతులను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...., గ్రామాభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్‌లు కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాల అమలు, పారదర్శక పాలన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించే నాయకత్వమే నిజమైన ప్రజాసేవకుడి లక్షణమని ఆయన అన్నారు. సర్పంచ్ పదవిని ప్రజల విశ్వాసానికి ప్రతీకగా భావించి కర్తవ్యనిర్వహణలో నిబద్ధత చూపితే భవిష్యత్తులో ఎంపీపీ, జడ్పిటిసి, ఎమ్మెల్యే, వంటి మరిన్ని అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచే ప్రజాసేవ ప్రారంభమవుతుందని, అదే రాజకీయ ఎదుగుదలకు పునాది అవుతుందని డాక్టర్ వంశీకృష్ణ స్పష్టం చేశారు. సర్పంచ్ పదవి బాధ్యతగా చూడాలని, పంచాయతీరాజ్ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామానికి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి వస్తే ఆ సభకు సర్పంచే సభాధ్యక్షునిగా వ్యవహరిస్తారని అలాంటి సర్పంచులు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అచ్చంపేట నియోజకవర్గంలో సర్పంచు అందరూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, అభివృద్ధి పనులకు ఎల్లవేళలా తన దృష్టికి తీసుకువస్తే గ్రామాలకు కావలసిన పనులను మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ రవిదాస్ ఉద్యమ కవి, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త



కరీంనగర్, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) సంత్ రవిదాస్ 15-16వ శతాబ్దపు గొప్ప భక్తి ఉద్యమ కవి, ఆధ్యాత్మికవేత్త, సామాజిక సంస్కర్త అని సామాజిక సమరసత తెలంగాణ ప్రాంత బాధ్యులు పుల్లూరి రామారావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి కొనియాడారు. సంత్ రవిదాస్ 650వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సమరసతామూర్తుల క్యాలెండర్, సంత్ రవిదాస్ యొక్క పుస్తకావిష్కరణ కార్యక్రమం శుక్రవారం రోజున కరీంనగర్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ కాశీలో చర్మకారుల కుటుంబంలో జన్మించిన సంత్ రవిదాస్ ముఖ్యంగా కులం, మతం, లింగ బేధాలను వ్యతిరేకించారని, మనుషులందరూ సమానమని, తన భక్తి గీతాలు, అద్వైత బోధనలతో, భగవంతుడు ఒక్కడే అని సమానాత్వాన్ని బోధించారన్నారు. సంత్ రవిదాస్ రాసిన భజనలు, శ్లోకాలు, సిక్కుల పవిత్ర గ్రంథం గురుగ్రంద్ సాహిబ్ లో చోటు చేసుకున్నాయన్నారు. భక్తితోనే దేవుణ్ణి చేరుకోవచ్చనీ సంత్ రవిదాస్ అనేక భక్తి గీతాలు , ఆధ్యాత్మిక కవిత్వం భక్తి ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయని తెలిపారు. మనలోనే దేవుడు ఉన్నాడని ఆయన చాటి చెప్పారని, ఆయన బోధనలు నేటికీ ప్రజలను ప్రేరేపిస్తున్నాయన్నారు. రవితేజ జయంతిని మాఘ పౌర్ణమి రోజున ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు రమేష్ రెడ్డి తెలంగాణ ప్రాంత భాద్యులు పుల్లూరి రామారావు పురుషోత్తం దావు సంతోష్ కుమార్, చంద్రగిరి సత్తయ్య, దొంతుల మల్లేశం, దొంతుల శ్రీనివాస్, దేవరకొండ సునీల్, సుందరగిరి సందీప్, దేవరకొండ నరేష్ బాబు,దేవరకొండ చంద్రమోహన్ అలిసేరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# డీలర్లకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

### రూ.5వేలు గౌరవవేతనం చెల్లించాలి

### పదేళ్ళ బకాయిలు ఖాతాల్లో జమచేయాలి

### రేషన్ డీలర్ల సంక్షేమసంఘం రాష్ట్రాధ్యక్షుడు రమేష్ బాబు..



పెద్దపల్లి ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి)అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రేషన్ డీలర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార మహోత్సవం శుక్రవారం సిరి ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన రమేష్ బాబు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర కమిషను పేరుతో కాలాయాపన చేయకుండా ఒకే కమిషన్ చెల్లించాలని, గతేడాది నుండి రేషనుషాపుల్లో మగ్గుతున్న దొడ్డుబియ్యాని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, రూ.5వేల గౌరవవేతనం చెల్లించాలన్నారు. రేషనుషాపులను మిని సూపర్ మార్కెట్లుగా గుర్తించి తక్కువ ధరకే నిత్యవసర సరుకులు అందుబాటులోకి తేవాలని, డీలర్లకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, వేబ్రిడ్జీల ఏర్పాటు, కరోనాతో మరణించిన డీలర్ల కుటుంబనికి రూ.20లక్షలు పరిహారం చెల్లించాలని, అద్దె, కరెంటుబిల్లు, ఇతర ఖర్చులను ప్రభుత్వమే భరించాలని సూచించారు. ఎప్పటి కమిషన్ అప్పుడే జమచేయాలని, హైద్రాబాదులో రేషన్ భవన్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని, అర్హతను బట్టి డీలర్లకు పదోన్నతులు కల్పించాలని రమేష్ బాబు కోరారు. అంతకుముందు నూతన జిల్లా అధ్యక్షుడిగా మద్దెల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా దొంకెన తిరుపతిగౌడ్ బాధ్యతలు చేపట్టారు. ఈ సమావేశంలో నాయకులు రెడ్డిమల్ల హన్మాండ్లు, ఊక శేఖరరావు, చంద్రశేఖర్, పులిమామిడి లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్ రెడ్డి, చిలగాని మోహన్, పోతరాజు రమేష్, భానుచందర్ రావు, వెంకన్న, భాస్కర్ రెడ్డి, సందీప్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట్ లో దొంగ నోట్ల హల్ చల్



సూపర్ మార్కెట్లో వచ్చిన దొంగ నోటు


లక్షెట్టిపేట, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలో 500 రూపాయల దొంగ నోట్లు హల్చల్ హల్ చల్ చేస్తున్నాయి. దొంగ నోట్ల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. పట్టణంలోని ఓ సూపర్ మార్కెట్లో ఈనెల 25 బుధవారం నకిలీ రూ.500 నోటును నిర్వా హకులు గుర్తించారు. గత వారం కూడా రూ. 500 నకిలీ నోటు వచ్చినట్టు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా మద్యం దుకాణాలలో కూడా నకిలీ 500 నోట్లు వస్తున్నట్లు సమాచారం. దుకాణాలు, సూపర్ మార్కెట్లు, వారపు సంతాలు, పేద మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేసుకొని దొంగనోట్లు చలామణి చేస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో కూడా పట్టణంలో దొంగ నోట్లు చలామణి అయ్యాయి. కాగా, ఈ దొంగ నోట్ల వ్యవహారంపై పట్టణంలోని పలువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నట్లు తెలుస్తుంది. దొంగ నోట్ల చలామణి ఎలా జరుగుతుంది.. అవి ఎక్కడినుంచి వచ్చాయనే కోణంలో విచారణ

# కాంగ్రెస్ బలోపేతానికి సంఘటన సృజన్ అభియాన్



నిజాంసాగర్, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి)కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి నిర్వహిస్తున్న సంఘటన్ సృజన్ అభియాన్ ఏడవ రోజు శిక్షణ శిబిరం ఉత్సాహభరితంగా, విజయవంతంగా కొనసాగిందని డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లిఖార్జున్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణకు బలమైన పునాది వేసేలా ఈ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ మైనారిటీ విభాగపు ఛైర్మన్, భారతీయ నటకుడు, ఉర్దూ కవయిత్రి మరియు భారతీయ జనరల్ కాంగ్రెసు పార్టీ పాలిటిషియన్ ఇమ్రాన్ ప్రతాప్ గార్హీ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నిర్మాణం బలోపేతం, కార్యకర్తల సమన్వయం, ప్రజలతో మమేకం, రాబోయే ఎన్నికల వ్యూహాలపై ఆయన విలువైన సూచనలు అందించారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఏలే మల్లికార్జున్ గారు శిక్షణలో చురుకుగా పాల్గొన్నారు. పార్టీ ఐక్యత, క్రమశిక్షణ, కేడర్ సమన్వయం విషయాల్లో ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించారు. పార్టీ ఐక్యత, క్రమశిక్షణ, ప్రజాసేవ లక్ష్యాలతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతున్న దిశగా ఈ శిక్షణ శిబిరం కీలకంగా నిలిచింది.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన మాజీ జెడ్పిటిసి



జన్నారం, ఫిబ్రవరి 27, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి)అగ్గి మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి జన్నారం మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ విరాళాన్ని అందజేశారు. జన్నారం మండలంలోని మందపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అగ్గి మల్లన్న ఆలయ నిర్మాణానికి రాఘవేంద్ర గ్రూప్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ శుక్రవారం రోజున కమిటీ సభ్యులకు ఇరవై వేల పదహారు రూపాయలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడి నిర్మాణంలో తన వంతు సహాయాన్ని అందించడం భగవంతుని కృప కటాక్షంగా భావిస్తున్నానన్నారు. ఆలయ కమిటీ సభ్యులు జెడ్పిటిసి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాగజ్‌నగర్‌లో లారీ, ట్రక్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరం

**ఆసిఫాబాద్, వుదయం**



రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా, కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్‌పిఎమ్ హెచ్ఆర్‌డీ భవనంలో శుక్రవారం కాగజ్‌నగర్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో, కాగజనగర్ మెడికల్ అసోసియేషన్ సౌజన్యంతోలారీ, ట్రక్ డ్రైవర్లు మరియు క్లీనర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ నితిక పంత్ ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాల్లో ఒకటైన చూపు లోపాలను ముందుగానే గుర్తించి చికిత్స చేయించుకోవడం ఎంతగానో అవసరమని తెలిపారు. ముఖ్యంగా లారీ, ట్రక్ డ్రైవర్లు ప్రయాణాలు చేసే సమయంలో స్పష్టమైన చూపు ఉండటం అత్యంత కీలకమని పేర్కొన్నారు.అలాగే, వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, అధిక వేగాన్ని నివారిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని డ్రైవర్లకు సూచించారు. రాష్ డ్రైవింగ్, నిర్లక్ష్యపుడ్రైవింగ్, హెవీ లోడ్ డ్రైవింగ్ చేయరాదన్నారు. డ్రైవింగ్ బాధ్యతను గుర్తించి, తమతోపాటు రోడ్డుమీద ఉన్న ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రతి వాహనదారుడిపై ఉందని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ శిబిరంలో పాల్గొన్న డ్రైవర్లు, క్లీనర్లు కంటి పరీక్షలు చేయించుకొని, అవసరమైన వారు వైద్యుల సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లిశ్రీనివాస్, డా.వెంకటేశ్వర్, సబ్ ఇన్స్పెక్టర్సుధాకర్, రాజు, ఎ.వి.ఎం.ఐ ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వుదయం వార్తకు స్పందన

# తాళాలు తెరుచుకున్న ఏటిగుడ పాఠశాల

### హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**బెజ్జూర్ వుదయం**



బెజ్జూరు మండలంలోని ఏటి గూడ గిరిజన ప్రాథమిక పాఠశాల గత 25 రోజులుగా తెరవకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు పరదేశి జనవరి 31న పదవి విరమణ పొందారు. దీంతో ఈ పాఠశాలలో ఉపాధ్యాయుడు లేకపోవడంతో పాఠశాల తెరవకపోవడంతో గిరిజన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఈ విషయమై పలుమార్లు సంబంధిత మండల స్థాయి విద్యాధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఉపాధ్యాయుడిని నియమించలేదని, ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించి పేద గిరిజన విద్యార్థులకు విద్యను అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై సంబంధిత జిల్లా అధికారులు రమాదేవి, ఉద్ధవ్ శకుంతల దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు ఉదయం పేపర్లో వచ్చిన వార్తకు స్పందించిన అధికారులు జిల్లాలోని తిర్యాని మండలం గోపిరా నాగుడా గిరిజన పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సి ఆర్ టి హరికృష్ణను డిప్యూటేషన్ పై పంపించడం జరిగింది. దీంతో ఈ సమస్య పరిష్కారాన్ని కృషి చేసిన వుదయం పేపర్ కు విద్యార్థులు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయాలి



**కరీంనగర్, వుదయం:**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున నిర్వహించబోయే తెలంగాణ ఉద్యమకారుల సమావేశానికి ఉద్యమకారులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నగర అధ్యక్షుడు గోడిశల రమేశ్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో నగరంలోని ఒక ప్రముఖ హోటల్లో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారులకు, తెలంగాణ అమర వీరులకు,నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కార్యచరణ రూపొందించాలని కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఒక కమిటీ వేసి ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి దిశగా కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆదివారంరోజున జిల్లా కేంద్రంలోని ఫిలింభవన్ లో జరిగే సమావేశానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉద్యమకారులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొదటగా తెలంగాణ అమరవీరుల స్థూపం నుండి ర్యాలీ ప్రారంభించి ఫిలిం భవన్ కు చేరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ ఫోరం సభ్యులు, పలువురు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్‌లో 15 సీసీ కెమెరాల ప్రారంభం

## –జిల్లా ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, వుదయం**




కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ప్రజా భద్రతను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో కాగజ్నగర్ పోలీసులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సౌజన్యంతో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నితికా పంత్ ముఖ్య అతిథిగా హాజరై కెమెరాలను ప్రారంభించారు. కాగజ్నగర్ పట్టణంలోని పాత కిమ్స్ హాస్పిటల్ పరిసర ప్రాంతంలో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా, బస్టాండ్, ఎన్టీఆర్ చౌరస్తా, ఆసిఫాబాద్ వైపు ప్రధాన రహదారి, సిర్పూర్ వైపు ప్రధాన రహదారి తదితర కీలక ప్రాంతాలు స్పష్టంగా కనిపించే విధంగా కెమెరాలను అమర్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు, ట్రాఫిక్ పర్యవేక్షణకు, ప్రజల భద్రతకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# కూచయ్య ఆయురారోగ్యాలతో ఉండాలి..

## మండల విద్యాధికారిని సునీత

**బెజ్జూరు, వుదయం**



బెజ్జూరు మండలంలోని ఇందిరిగాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు గుండె కూచయ్య ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని సునీత మాట్లాడుతూ ఇందిరిగాం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా కొద్ది కాలం పాటు పనిచేసిన గుండె కూచయ్య సేవలు మర్చిపోలేనివని ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని, అనంతరం కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మండలంలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గజమాలతో పాటు శాలువాతో సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఉప సర్పంచ్ రాచకొండ ఆదర్శ్ ,సామల తిరుపతి పదవి విరమణ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా యోగ గురువు సభ్యులు పదవి విరమణ సందర్భంగా శాలువాతు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బెజ్జూర్ సలగుపల్లి పాపన్నపేట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు ఉద్యోగ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధిబకాయిలను తక్షణమే పూర్తి చేయాలి : డి ఆర్ డి ఓ M.కాళిందిని

**పెద్దపల్లి, వుదయం**




ఈ రోజు గౌరవ DRDO మేడం గారు జిల్లాలో స్త్రీనిధి లో అతి తక్కువ ప్రగతి రుణాల అచీవ్మెంట్ మరియు 2 లక్షలు కంటే ఎక్కువ బకాయి ఉన్న 116 VOA లకి , సంబంధిత క్లస్టర్ కో ఆర్డినేటర్, స్త్రీ నిధి సిబ్బంది కి సమీక్ష సమావేశం IDOC కలెక్టరేట్ మీటింగ్ హాల్ నందు నిర్వహించారు.గత సమావేశంలో ఇచ్చిన కమిట్మెంట్ ఎందుకు పూర్తి చేయలేదు అని వి ఓ వారిగా సమీక్ష నిర్వహించి 5 మార్చి 2026 లోపు పూర్తిగా బకాయిలను కట్టించి 100% రికవరీ మరియు రుణ ప్రణాళిక 100% పూర్తి చేయాలని ఆదేశించారు.ఒక వేళ అలా చేయని యెడల ప్రభుత్వం ఉత్తర్వులు నెంబర్ 58 ను అనుసరించి వేతనాలు నిలిపి వేయడం మరియు సంబంధిత వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.స్త్రీ నిధి రిపేమెంట్ అమౌంట్ లను వాడుకుంటే క్రిమినల్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా సంబంధిత క్లస్టర్ కో ఆర్డినేటర్లు , స్త్రీనిధి మేనేజర్ లు మరియు అసిస్టెంట్ మేనేజర్ లు కూడా 5th వరకు రికవరీ పూర్తి అయ్యే విధంగా చూడాలని మరియు మానిటరింగ్ చేయాలని 100% ప్రగతి సాధించాలని సూచించారు లేని యెడల క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. రికవరీ 100% చేపించి సభ్యులకు సకాలం లో రుణం మంజూరు చేసినట్లయితే అతి తక్కువ వడ్డీకే 11% (0.92 పైసలు) రుణం దొరుకుతుంది. ఇతర మైక్రో ఫైనాన్స్ సంస్థల నుండి అధిక వడ్డీకి రుణం పొందకుండా మరియు పేదరికం బారిన పడకుండా కాపాడగలుగుతాము అని సూచించారు.

గ్రామ సంఘాల్లో ప్రతీ నెల DCB file చేయాలని, డ్యూ డేట్ కి ముందు గానీ లేదా డ్యూ డేట్ ప్రకా రం రికవరీ చేపించాలని, మన జిల్లాను రాష్ట్రం లోనే మొదటి స్థానం లో నిలపాలని VOA'S & సిబ్బందికి సూచిం చారు. ఇట్టి కార్యక్రమం లో అదనపు డి ఆర్ డి ఓ రవీందర్, రీజినల్ మేనేజర్ ఆర్.దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## 7వ వార్డు సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతి



**నారాయణపేట, వుదయం**

స్థానిక ఏడవ వార్డు లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఆ వార్డు ప్రజలు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. గత కొంతకాలంగా మురికి కాల్వలో నీటితో పాటు చెత్తాచెదారం నిండి పోయి ఏరులై పారుతున్నాయని దానితో దోమల బెడద ఎక్కువ కావడంతో చిన్నారులకు లేనిపోని అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలని వారు కమిషనర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. అంతేకాక రాత్రి వేళల్లో ఉదయం పాఠశాలకు వెళ్లే విద్యార్థుల వెంట వీధి కుక్కలు పడుతున్నాయని వాటిని సైతం నివారించి తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని వారు ఇచ్చిన ప్రతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో పళ్ళ రఘు, సాదిక్, ఖాజా పాషా,అజయ్ కుమార్, లాలప్ప ,సయ్యద్ ఫక్రుద్దీన్ ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన కౌన్సిలర్ సంగి.ఆనంద్

**ధర్మపురి, వుదయం:**



పట్టణంలో 10వ వార్డులో ఇంది రమ్మ పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తరాల్ల. లక్ష్మి , వేముల రమలకు మంజూరైన గృహాల నిర్మాణ పనులను వార్డు సభ్యుడు సంగి ఆనంద్, జంజీరి జాని.సువర్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంగి ఆనంద్ మాట్లాడుతూ పేదల స్వగృహ కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్య మని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లను అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభు త్వం అ ందిస్తున్న ప థ కాల ను సద్విని యోగం చేసుకోవాలని లబ్ధిదారుల కు సూచించారు. ఈ కార్యక్ర మంలో హౌసిం గ్ ఏఈ తదితరు లు పాల్గొన్నారు.

# విత్తనపత్తి రైతులకు న్యాయం చేయాలి

### రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి కి వినతిపత్రం

### అందజేసినతెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

### నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఛైర్మన్ రంజిత్ కుమార్

**గద్వాల, వుదయం**



జోగులాంబ గద్వాల జిల్లాలో ఎదుర్కొంటున్న విత్తనపత్తి రైతు సమస్యలను పరిష్కరించి తక్షణమే రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాదులోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని మొన్న జరిగిన రైతు సంఘర్షణ సభలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రైతుల ఆకాంక్ష మేరకు తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు స్పందించారు. జిల్లాలో గతంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు కమీషన్ సమావేశంలో 80 శాతం జీవోటీ ఫలితాల్లో వచ్చిన విత్తన పత్తికి పేమెంట్ ఇస్తామని వ్యవసాయ శాఖ చైర్మన్ కోదండ రెడ్డి సమక్షంలో విత్తన పత్తి కంపెనీలు, ఆర్గనైజర్లు హామీ ఇచ్చారని, ప్రస్తుతం ఇప్పటి వరకు ఆ హామీ ఎలాంటి కొలిక్కి రాలేదని స్పష్టం చేశారు.పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా విత్తన పత్తి ప్యాకెట్ పై రెట్లు పెంచాలని, సకాలంలో 80 శాతం జీవోటీ ఫలితాల్లో వచ్చిన వాటికి వెంటనే రైతులకు పేమెంట్ ఇవ్వాలని కోరారు. కంపెనీలు ఖచ్చితంగా రైతులతో త్రైపాక్షిక ఒప్పందం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సమస్యలను వివరించగా రైతు కమిషన్ సానుకూలంగా స్పందించినట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ తెలిపారు.

త్వరలోనే గద్వాలలో మరో సమావేశం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### మండల వ్యవసాయాధికారి రాజశేఖర్

**గద్వాల, వుదయం**



తెలంగాణ ప్రభుత్వం రైతుల కొరకు అమలు చేసే పథకాలను పొందేందుకు ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జోగులాంబగద్వాల జిల్లా మల్దకల్ మండల వ్యవసాయాధికారి రాజశేఖర్ తెలిపారు. మండలంలోని రైతులు వ్యవసాయ కార్యాలయంలో వారి పాస్ పుస్తకం, ఆధార్, మొబైల్ నంబర్ తో వచ్చి వారి వివరాలు అందజేసి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే ఆర్థిక సహాయంతో పాటు ఇతర పథకాలు వర్తించడానికి వీలుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇట్టి అవకాశా న్ని ప్రతి రైతు వినియోగించుకొని ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమ అవగాహన సదస్సు

### డిఎస్పీ మొగిలయ్య, సిఐ టాటా బాబు

**అలంపూర్, వుదయం**

అయిజ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద డిఎస్పీ మొగిలయ్య ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మనం సురక్షితంగా ఇంటికి చేరడమే మన కుటుంబాలకు ఇచ్చే అతిపెద్ద హామీ" అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఎస్ ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ కుటుంబ బాధ్యత మనం రోడ్డుపై వెళ్లేటప్పుడు మన కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలు, తల్లిదండ్రులను గుర్తుంచుకోవాలి. మీ ప్రాణం మీ కుటుంబానికి ఎంతో ముఖ్యం. సి ఐ టాటా బాబు మాట్లాడుతూ బైక్ నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ఇది కేవలం చలానాల కోసం కాదు, మీ ప్రాణ రక్షణ కోసం. డిఎస్పీ మొగిలయ్య మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం అంటే మృత్యువును ఆహ్వానించడమే. అస్సలు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దు. అప్రమత్తత నిద్రమత్తులో ఉన్నప్పుడు లేదా అలసటగా ఉన్నప్పుడు డ్రైవింగ్ చేయకుండా తగిన విశ్రాంతి తీసుకోవాలి. అతివేగం ప్రమాదకరం. ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ ఎస్ ఐ నాగ శేఖర్ రెడ్డి, మానవపాడు ఎస్ ఐ స్వాతి, కానిస్టేబుళ్లు, స్థానిక ప్రజలు, వాహనదారులు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.

# జిల్లాలో మూడవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం...

**జగిత్యాల, వుదయం**



జగిత్యాల జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది జనరల్ కోర్సులకు సంబంధించి 6750 విద్యార్థులకు గాను 6614 విద్యార్థులు హాజరు కాగా 136 గైర్హాజరయ్యారు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 1142 విద్యార్థులకు గాను 1057 హాజరు కాగా 85 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు మొత్తంగా 97.19శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత రాయికల్ లోని ప్రణతి జూనియర్ కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించి ఏర్పాట్లను పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్పెషల్ అబ్జర్వర్ కూడా జిల్లాలో ఆరు సెంటర్లను పరిశీలించారు జిల్లాలో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి కి లోనవుతున్న వారు టెలిమానస్ సహాయ కేంద్రం నెంబర్ 14416 కి ఫోన్ చేసి మానసిక వైద్యుల సహాయం పొందగలరని జిల్లా పరీక్షల కన్వీనర్ బి నారాయణ తెలిపారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్ కో కో పోటీలో ఎంపికైన మహేష్

**నారాయణపేట, వుదయం**



నారాయణపేట స్టేడియం గ్రౌండ్లో జరిగిన సీఎం కప్ 2వ ఎడిషన్ ఖో ఖో పోటీలు జరిగాయాయి.అందులోజిల్లా స్థాయిలో జరిగిన ఖో ఖో పోటీలలో జాజాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన అమిన్ పూర్ మహేష్ కుమార్ 8 వ తరగతి విద్యార్థి నల్గొం డలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో ఎంపికయ్యాడు.ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జాజాపూర్ గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తెచ్చినందుకు విద్యార్థిని జాజాపూర్ గ్రామ సర్పంచ్ కె. సంగీత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి అభినందించారు. జిల్లా స్థాయి, రాష్ట్రస్థాలో జరిగే పోటీలలో జాజాపూర్ పాఠశాల నుండి ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని గ్రామానికి మంచి పేరు తేవాల ని గ్రామ సర్పంచ్ అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందము విద్యార్థినీని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ నర్సింలు ,భాను ప్రకాష్, మధుసూదన్, నరసింహ ,నిర్మల, శిరీష, రఘురాం రెడ్డి, రాములు పాల్గొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలని నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామ సర్పంచ్ కే.సంగీత నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను గ్రామ సర్పంచ్ కే సంగీత తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులు ఉద్దేశించి మార్చ్ లో జరగ బోయే పరీక్షలకు విద్యార్థులు ఉదయము నాలుగు గంటలకు లేచి చదువుకో వాలని ప్రతి సబ్జెక్టును క్షుణ్ణం గా చదువుకొని ఎక్కువగా మార్కులు వచ్చేటట్లు చదవాలని విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన టువంటి భోజ నం చేయాలని విద్యార్థులకు ఎక్కువగా ఆకుకూరలు కూరగాయలు వంటలలో ఉపయోగించాలని బియ్యా న్ని శుభ్రంగా కడగాలని విద్యార్థులకు మెన్ ప్రకారము భోజనము వడ్డించాలని వంటగది శుభ్రంగా ఉంచుకో వాలని వంట కార్మికులకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు భారతి భాను ప్రకాష్ నర్సింలు రాములు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వివాహా వేడుకల్లో రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

**కల్వకుర్తి, వుదయం**




నియోజకవర్గం లో శుక్రవారం జరిగిన పలు వివాహా, శుభకార్యాల లో రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారుకార్యక్రమంలో , తలకొండపల్లి పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాడ్గుల మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు సుభాష్, నాయ కులు తారసింగ్, సైదులు, మెండే శ్రీను, నాగుల శ్రీనివాస్, మ హేష్, టిఆర్ఎస్వి నాయకులు సుమన్, బర్కం గణేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 27(వుదయం జిల్లా ప్రతినిధి):మహాదేవపూర్ కాటారం మండలాలలో పలు బాధిత కుటుంబాలను శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ విమర్శించారు దానిలో భాగంగా మహదేవపూర్ మండలం పల్గుల గ్రామంలో కొట్టె అంకులు ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరమర్శించారు అనంతరం కాటారం గ్రామపంచాయతీ లోని గారే పెల్లికి చెందిన ఆడవాల చరణ్ (అంజి) ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించి కాటారం గ్రామపంచాయతీ లోని గంట వెంకటస్వామి ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని చింతకాని గ్రామ పంచాయతీకి చెందిన సెట్టుపల్లి శంకరయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని కొత్తపల్లి లో పాగే పెద్ద పోచయ్య ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించారు అదే క్రమంలో తాళ్లపల్లి శంకరయ్య కాలుకు గాయం కావడంతో వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో కాలేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు,పలుగుల గ్రామ శాఖ అధ్యక్షుడు బర్ల కుమార్ మాజీ సర్పంచ్ లాస్మయ్య వార్డ్ మెబార్స్ నిట్టూరి రమాదేవి, నిట్టూరి రమేష్, నిట్టూరి రాజబాబు మాజీ వార్డ్ మెనీబర్, మచ్చ రాజేష్, సురేష్, బానేష్, సంపత్, మానేం శ్రీనివాస్, మంద సమ్మయ్య, శెంకర్, కర్ణాకర్, రవి తోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గంట కళావతి



పరకాల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని 12వ వార్డుకు చెందిన అజ్మీర విజయ?బలరాం నాయక్ దంపతుల కుమారుడు సాయి కుమార్ వివాహ రిసెప్షన్ కార్యక్రమం శుక్రవారం పరకాల పట్టణంలోని డీపీఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివాహ విందులో పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు

# గ్రేటర్ వరంగల్ కు వంద ఎలక్ట్రిక్ బస్సులు



హనుమకొండ, ఫిబ్రవరి 27 (వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రజా రవాణాలో భాగంగా గ్రేటర్ వరంగల్ నగరానికి ప్రభుత్వం వంద ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసిందని, బస్సుల నిర్వహణ కోసం ప్రతిపాదిత స్థలాన్ని త్వరగా అప్పగించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఆర్టీసీ, రెవెన్యూ శాఖల అధికారులతో ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ కోసం మడికొండలో ప్రతిపాదిత స్థలం, నిర్వహణ అంశాలకు సంబంధించిన వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన వంద ఎలక్ట్రిక్ బస్సులు గ్రేటర్ వరంగల్ పరిధిలో నడుస్తాయన్నారు. మడికొండలో ప్రతిపాదిత ఐదెకరాల స్థలాన్ని ఆర్టీసీ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా హనుమకొండ చౌరస్తా బస్ బే అభివృద్ధి చేయడంపై ఆర్టీసీ, కుడా అధికారులతో ఈ సందర్భంగా చర్చించారు. కాజీపేటలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, మధు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఆర్టీసీ డిఎం ధరమ్ సింగ్, తహసీల్దార్ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రంగాపురంలో ముమ్మరంగా దోమల నివారణ మందు పిచికారీ



నల్లబెల్లి, ఫిబ్రవరి 27(వుదయం):మండల పరిధిలోని రంగాపురం గ్రామంలో శుక్రవారం దోమల నివారణ చర్యలను ముమ్మరంగా చేపట్టారు. గ్రామంలో దోమల వ్యాప్తిని అరికట్టడంతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తగా వీధులన్నింటిలో దోమల మందును పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు మాట్లాడుతూ. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నిల్వ ఉన్న నీటిలోనే దోమలు వృద్ధి చెందుతాయని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. గ్రామస్తుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్: కస్తు రోజు రామ్మూర్తి. వార్డు సభ్యులు మందల సుజాత, జోగు ప్రభాకర్ గ్రామ పంచాయతీ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్



నారాయణపేట టౌన్ ఫిబ్రవరి 27(వుదయం ప్రతినిధి)నారాయణ పేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా ఫణిందర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ శీను, ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్ పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు ఆయనకు కలెక్టరేట్ ఏవో శ్రీధర్ పూల బొక్కే ఇచ్చి స్వాగతం పలికారు.

# బాధిత కుటుంబాలను పరామర్శ మాజీ మంత్రి ఎర్రబెల్లి..



రాయపర్తి వుదయం ప్రతినిధి:మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోగులకొండ వేణు ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని, కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్యాక్స్ మాజీ చైర్మన్ కురిమిండ్ల సోమేశ్వరరావు గారి తల్లి అమృతమ్మ ఇటీవల మరణించగా, మండల కేంద్రంలో పెద్ద గొల్ల రాజు తండ్రి ప్రథమ వర్ధంతి లో వారి కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నరసింహ నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అని రెడ్డి మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు లేతాకుల రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ గ బాధ్యతలు (స్థానిక సంస్థలు )స్వీకరించిన కీమ్యా నాయక్



వనపర్తి ఫిబ్రవరి 27(వుదయం ప్రతినిధి ) వనపర్తి జిల్లా నూతన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా ఖీమ్యా నాయక్ ఐఏఎస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఛాంబర్‌లో ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఆయన్ను కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా స్థానిక సంస్థల పనితీరును మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, వేగం, సమన్వయం ఉండేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దేవాలయానికి ఉత్సవ రథం బహుకరణ...

25వ వార్డు కౌన్సిలర్ కళాల రాధ సాయిచంద్ దంపతులు



కోరుట్ల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో శుక్రవారం భక్తి పారవశ్య వాతావరణంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ 25వ వార్డు భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్ కళాల రాధ సాయిచంద్ దంపతులు దేవాలయానికి 1 లక్ష 30 వేల రూపాయల వ్యయంతో తయారు చేయించిన ఉత్సవ రథాన్ని అందజేశారు ఇట్టి ఉత్సవ రథాన్ని పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ దేవాలయ కమిటీ చైర్మన్ జిల్లా ధనుంజయ్ లు ప్రారంభించారు దేవాలయ ప్రాంగణంలో వేద మంత్రచారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కళాల సాయిచంద్ మాట్లాడుతూ నెలరోజుల క్రితం ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం ఉత్సవ రథాన్ని అందజేయడం ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు శివయ్యకు అమ్మవారికి ఈ విధంగా సేవ చేస్తే భాగ్యం దొరకడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు దేవాలయ ఉత్సవాల్లో ఈ రథం కీలక పాత్ర పోషించనుందని భక్తులు ఆధ్యాత్మిక భావనలను మరింత బలపరుస్తుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బండ రవికుమార్ ఆడెపు నరేష్ జక్కుల ప్రవీణ్ కట్కం వినయ్ అందే రాజ్ కుమార్ రుద్ర విగ్నేష్ రాడం మహేందర్ ఫూజి మనీష్ బండి సురేష్ అందే రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కన్నకొడుకు కర్కషత్వం...

జగిత్యాల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) ధర్మపురి పుణ్యక్షేత్రంకు వెళ్లుదామని నిజామాబాద్ జిల్లా కేంద్రం కు చెందిన కొడుకు గలుముల రమేష్ కోడలు జమునలు వృద్ధ తండ్రి నారాయణ ను గురువారం ఉదయం జగిత్యాల పాత బస్ స్టాండ్ లో విడిచిపెట్టి పోయారనే సమాచారం మేరకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆ వృద్ధుడికి తన ఇంటిలో ఆశ్రయం కల్పించారు శుక్రవారం నిజామాబాద్ లో ఉండే ఆ వృద్ధుడి కొడుకుకు ఫోన్ చేసినా స్పందించక పోవడంతో అడ్రెస్ తెలిసికొని వారి ఇంటికి సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం పి హన్మంత్ రెడ్డి ఎండి యాకూబ్ పి అశోక్ రావు కరుణ ల బృందం తో హరి అశోక్ కుమార్ ఆ వృద్ధుడితో వెళ్లి కొడుకు కోడలుకు వయోవృద్ధుల చట్టం శిక్షలు చెబుతూ కౌన్సిలింగ్ ఇచ్చారు చుట్టు పక్కల వారి చీవాట్లతో అసోసియేషన్ బృందం కౌన్సిలింగ్ తో ఆ కొడుకు కోడలు ఆ వృద్ధుడికి కాళ్ళు మొక్కి క్షమాపణ చెప్పి ఇంట్లోకి తీసుకెళ్లారు

# పారిశుద్ధ్య పనులు పరిశీలన



జయశంకర్ భూపాలపల్లి ఫిబ్రవరి 27 (వుదయం జిల్లా ప్రతినిధి):మహదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగే పారిశుధ్య పనులను శుక్రవారం మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్ వార్డు సభ్యులతో కలిసి పరిశీలించారు 6వ వార్డు లో కొనసాగే పనులను సందర్శించి గ్రామప్రజలను ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీజ సంతోష్ వార్డు సభ్యులు మహ్మద్ నయీం ఉద్దీన్ చీర్లవంచ చంద్రశేఖర్ పడాల మొగలి మొహమ్మద్ బిన్ అలీ కొండపెల్లి రాములు నల్లబుగ్గ సమ్మయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# చెంచుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్‌డీటీతో ఒప్పందం, చెంచుపెంటలో ఇంటింటి సర్వే ను సమర్థవంతంగా పూర్తి చేయాలి,



జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 27(వుదయం ప్రతినిధి)చెంచు పెంటల్లో ఆదివాసీ చెంచులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంమంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి జనధన్ పథకంలో కేటాయించిన లబ్ధిదారుల ఇండ్లను రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఖీఱు) స్వచ్ఛంద సంస్థ తో నిర్మాణాలను ఎంవోయూ కుదుర్చుకుని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఐటీడీఏ, గృహ నిర్మాణ శాఖల అధికారులు, ఆర్ డి టి సంస్థ ప్రతినిధులతో కలెక్టర్ చెంచుల ఇండ్ల నిర్మాణాలు, చెంచు ప్రజల సమగ్ర సర్వే నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం చెంచు పెంటల్లో చెంచు ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినప్పటికీ ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్వయంగా ఇండ్లు నిర్మించుకోలేకపోతున్నందున అర్హులైన చెంచు ప్రజలకు ఇల్లు నిర్మించాలని ఉద్దేశంతో ఆర్డిటి సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇండ్ల నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మెరకే ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేయాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు చొప్పున నిర్మాణ సంస్థకు చెల్లింపులు నేరుగా లబ్ధిదారుల తో కాకుండా ఐటీడీఏ ద్వారా చెల్లించేలా అందుకు అవసరమైన ఎంవోయూను నిబంధనలను అనుసరిస్తూ ఆ మేరకు కుదుర్చుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఐదు జిల్లాల పరిధిలో లబ్ధిదారులైన చెంచులకు 1488 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, నాగర్ కర్నూల్ జిల్లాలో 536 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఆయా మంజూరైన ఇండ్లను నిర్మించి వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఐటీడీఏ పరిధిలోని 5 జిల్లాల పరిధిలో 2156 చెంచుపెంటల్లో నివసించే ప్రజల సమగ్ర సర్వేను నిర్వహించి అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆర్ డి టి సంస్థ ప్రతినిధులకు సూచించారు. సర్వేలు 42 అంశాలను పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో ప్రతి ఇంట్లో నివసించే ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రతి ఒకరికి ఆధార్, రేషన్ కార్డు, జన్ మన్ కార్డ్, ఆయుష్మాన్ భారత్, కిసాన్ కార్డ్, తదితర అన్ని ప్రభుత్వ పథకాల కు సంబంధించిన కార్డులు ప్రతి ఒక్కరికి అందించేందుకు అనుగుణంగా రానున్న మాసం రోజుల్లో క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి ప్రభుత్వ సైట్ లో అప్లోడ్ చేయాలని ఆర్డిటి సంస్థ ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ పిడి సంగప్ప, ఐటీడీఏ మేనేజర్ జాఫర్ హుస్సేన్, ఆర్డిటి సంస్థ హ్యాబిటేషన్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, భవ్య నారాయణ, నాగరాజు, రామ్మోహన్, రాధ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికారులు సమర్ధవంతంగా పని చేయాలిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అన్ని రంగాల్లో ముందుండేలా జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికార యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్ గా శుక్రవారం ఐడిఓసి లోని తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందేలా ఆయా శాఖల అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పౌరులకు నిష్పక్షపాతంగా, పారదర్శకమైన సేవలందించాలన్నారు. ఆయా ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుపడాలంటే అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తమ పరిధిలోని పనులను వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో అన్ని శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేయబోయే పనుల సమగ్ర వివరాల నివేదికను తయారు చేసి అందజేయాలన్నారు. జిల్లాలోని ఆయా శాఖల ఆర్థిక పరిస్థితుల వివరాలను కూడా అందజేయాలన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి ఆయా శాఖల ఉన్నతాధికారులు అడిగే ప్రతి సమాచారాన్ని నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో పంపించేందుకు సంబంధిత అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులతో కఠినంగా వ్యవహరిస్తా నన్నారు. పీఎండిడికేవై (ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన) కు మన జిల్లా కూడా ఎంపిక కావడంతో ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఇందిరమ్మ గృహాలు, తదితర శాఖల పనితీరు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉండేలా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛాలు, మొక్కలు అందజేశారు. పలువురు అధికారులు శాలువాతో సన్మానించారు. అనంతరం పలువురు మత పెద్దలు కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ (రెవిన్యూ), నర్సింగరావు (స్థానిక సంస్థలు), ఆర్డీవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కవిత పై పెట్టిన అక్రమ కేసును కొట్టివేసిన ఢిల్లీ అవెన్యూ కోర్టుతెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్



నారాయణపేట టౌన్ ఫిబ్రవరి 27(వుదయం ప్రతినిధి)తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు, ఉత్తమ పార్లమెంటేరియన్, తెలంగాణ ఉద్యమకారిణి కల్వకుంట్ల కవితపై కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షతో మోపిన అక్రమ ఢిల్లీ లిక్కర్ కేసును ఢిల్లీ లోని రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసినట్లు నారాయణపేట జిల్లా తెలంగాణ జాగృతి అధ్యక్షులు, బాపన్ పల్లి సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ స్వాభిమానాన్ని అణిచివేయాలనే దురుద్దేశంతో, ప్రజాస్వామ్య స్వరాలను భయపెట్టాలనే కుట్రలో భాగంగా ఈ కేసు పెట్టారని కోర్టు తీర్పుతో మరోసారి రుజువైందని ఆయన తెలిపారు. మహిళా నాయకురాలిగా, పార్లమెంటులో తెలంగాణ గొంతుకగా నిరంతరం ప్రశ్నించినందుకే కవితని లక్ష్యంగా చేసుకొని కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేశారని ఆయన ఆరోపించారు. న్యాయస్థానం తీర్పుతో కేంద్ర ప్రభుత్వ రాజకీయ ప్రతీకార చర్యలకు చెంపదెబ్బ పడిందని, తప్పుడు కేసులతో నాయకులను భయపెట్టలేమని ఈ తీర్పు స్పష్టంగా చెబుతోందని అన్నారు. ఇది కేవలం కవితకి మాత్రమే కాదు, తెలంగాణ ప్రజలందరికీ వచ్చిన నైతిక విజయం అని పేర్కొన్నారు. ఇకపై తెలంగాణ జాగృతి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, మహిళల హక్కుల కోసం, తెలంగాణ ఆత్మగౌరవం కోసం తన పోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తుందని గవినోళ్ల శ్రీనివాస్ తెలిపారు.



## మృతదేహంపై పూలమాల వేసిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్లపెల్లి.

ఖానాపురం, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి):మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి మల్లయ్య (59) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కళ్లపెల్లి రవీందర్ రావు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాలి మల్లయ్య, బూడిద వెంకన్న, సోమనాథం, ఉడుతల కోటి, బెజ్జంకి రవీందర్, జన్ను శ్రీను, మడిపేద్ది రమేష్, ముద్దంగుల సోమయ్య, బలరాం, ముస్కు రాంచంధర్, కర్ల శ్రీను, కర్రే మల్లయ్య, కర్రే దేవి, కూస మల్లయ్య, కర్రె ఓదెలు, తక్కేళ్లపెల్లి భాస్కర్ రావు, లెంకలపెల్లి పెద్ద దూడలు, పడిదేలా సురేందర్ రావు, సాకేత్ రావు, కందుల అశోక్, గుండ్ల యాకయ్య, కూస లింగమూర్తి, కూస స్వామి, గోనె రాజు, బైరి స్వామి, బానోత్ విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంతకు వ్యాపారస్తుల నుంచి కొనుగోలు దారుల నుంచి అనూహ్యస్పందన

- సర్పంచ్ కి పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు.
- అంగడిని పరిశీలిస్తున్న సర్పంచ్ పాలకవర్గం.

**ఖానాపురం, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి):** మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వెళ్లే రహదారి నుంచి గ్రామపంచాయతీ ప్లేస్ వరకు నూతనంగా ఏర్పాటు చేసిన అంగడి (సంత) రెండవ వారం వ్యాపారస్తుల నుంచి కొనుగోలుదారుల నుంచి అనూహ్యస్పందన వస్తున్నట్లు గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని గతవారం సర్పంచ్ పాలకవర్గం గ్రామస్తుల అభిప్రాయ మేరకు ఏర్పాటు చేసిన సంతకు భారీగా మేకలు, మేకపోతులు, గొర్రెలు, గొర్రెపోతులు, కోళ్లు, గేదెలు, ఆవులు అన్ని రకాల కూరగాయలను ఆకుకూరలను వ్యాపారులు సంతకు తీసుకొచ్చి సంతలో పెట్టి అమ్మడం కొనుగోలుదారులు కొనుగోలుదారుల నుంచి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.





సంతోషంగా కొనుగోలు చేయడం సంతకు అనూహ్యస్పందన వస్తున్నట్లు సర్పంచ్, పాలకవర్గం తెలుపుతూ, మండల ప్రజలకు కావలసిన అన్ని రకాల కూరగాయలు ఆకుకూరలు మాంసాహారంకు సంబంధించినవన్నీ సంతలో దొరకడం మండల ప్రజలు సంతలో అమ్ముకునే వివిధ రకాల వ్యాపారస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, సర్పంచికి పాలకవర్గానికి గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. సంతలో సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు వేములపల్లి వెంకటప్రసాదరావు, గుల్లపల్లి విజయ్, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు నాయకులు తదితరులు సంతను సందర్శించి సంతలో జరుగుతున్న వ్యాపారం గురించి వ్యాపారస్తుల నుంచి



## పారిశుద్ధ కార్మికులకు ఆరు నెలల వేతనలు అందజేసిన సర్పంచ్ రమేష్.సంతోషం వ్యక్తం చేస్తున్న పరిశుద్ధ కార్మికులు.

ఖానాపురం, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు ఆరు నెలల పెండింగ్ వేతనాలను గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు గత సంవత్సరం నుండి కార్మికుల జీతాలు పెండింగ్లో ఉన్నాయని దీనిలో భాగంగా ఆరు నెలల పెండింగ్ వేతనాలు రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయలను శుక్రవారం కార్మికులకు అందజేసినట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడుతూ గత ఆరు నెలల పెండింగ్ వేతనాలను సర్పంచ్ పాలకవర్గం కార్యదర్శి ప్రత్యేక చొరవతో మాకు ఇప్పించినందుకు సర్పంచికి పాలకవర్గానికి కార్యదర్శికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పారిశుద్ధ కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ, పాలకవర్గం, పారిశుద్ధ కార్మికులు పార్వతి, శాంతమ్మ, ప్రసన్న, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 27 (వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండలోని ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ, వసతుల ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదుల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు వార్షిక పరీక్షలు రాస్తుండగా, కలెక్టర్ ప్రత్యక్షంగా హాల్స్‌లోకి వెళ్లి పరిశీలించారు. పరీక్షల ప్రశాంత నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, హాజరైన విద్యార్థుల సంఖ్య, గైర్హాజరు వివరాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందిస్తున్న తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ప్రశ్నాపత్రాల భద్రపరిచే గది, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నాపత్రాలు తెరవడం వంటి ప్రక్రియలను తనిఖీ చేసి, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు.పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని డీఐఈఓ, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సుమన్, డిపార్ట్మెంటల్ అధికారి ఆజమ్‌లకు సూచించారు.

పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల ఆరోగ్య అవసరాల కోసం సిద్ధంగా ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి, అవసరమైన సేవలను తక్షణమే అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తప్పుడు వార్తలను నమ్మవద్దు..

### - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరి నర్సయ్య.

జన్నారం, ఫిబ్రవరి 27(వుదయం విలేకరి) తనపై వస్తున్న తప్పుడు ఆరోపణలు నమ్మవద్దని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిలువేరి నరసయ్య అన్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న చిలువేరి నర్సయ్యను అధ్యక్ష పదవి నుంచి తొలగించినట్లు వచ్చిన వార్తలు అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం రోజున మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఒక వ్యక్తి పనిగట్టుకుని వరుసగా కథనాలు రాస్తూ సాధారణ ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని వమ్ము చేస్తున్నాడని,అతను ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని ఆయన కుటుంబ పరువును తీస్తున్నందున ఆ వ్యక్తిపై పరువు నష్టం దావా వేసినట్లుగా ఆయన పేర్కొన్నారు.జర్నలిజం పట్ల ఎలాంటి అవగాహన లేని సదరు



వ్యక్తి విలేకరుల వ్యక్తిగత సమాచారాన్ని పత్రికల్లో రాస్తూ పబ్బంగడుపుకుంటున్నాడు. త్వరలోనే అతన్ని చట్టపరంగా శిక్షించేలా ముందుకు వెళ్లనున్నట్లుగా ఆయన తెలిపారు.

# కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రా



కరీంనగర్ ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) : కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్ గా చిత్రా మిశ్రా శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రాను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, పలువురు జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏ.ఎల్.ఎం.ఎస్.సి సమావేశంలో పాల్గొన్న 3వ డివిజన్ కార్పొరేటర్ సాధినేని లావణ్య.

కరీంనగర్, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి): జిల్లా బ్యూరో : కరీంనగర్ నగర పాలక సంస్థ 3 వ డివిజన్ పరిధిలోని వల్లంపహాడ్, సంతోష్ నగర్ లోగల అంగన్వాడీ కేంద్రాల్లో ఏ.ఎల్.ఏం.ఎస్.సి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి స్థానిక కార్పొరేటర్ సాధినేని లావణ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు ఎంతో ఉపయోగకరమన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లలు సృజనాత్మకతను పెంపొందించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న మహిళలు, చిన్నారుల తల్లులతో కార్పొరేటర్ లావణ్య ముచ్చటించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి ఆటల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జె.కనకలక్ష్మి , స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# మారుతినగర్, హౌజింగ్ బోర్డు కాలనీల్లో పర్యటించిన మేయర్ కోలగాని శ్రీనివాస్.

కరీంనగర్, ఫిబ్రవరి 27, (వుదయం ప్రతినిధి): నగరంలోని అన్ని డివిజన్లలో పరిసరాలను పరిశుభ్రంగా మార్చి పారిశుధ్య పనులను మరింత మెరుగు పరచాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులు, కార్మికులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య నిర్వాహణలో భాగంగా శుక్రవారం 7వ ,36 వ డివిజన్ లలో మేయర్ పర్యటించారు. మొదటగా 36 వ డివిజన్ లో కార్పోరేటర్ తోట అనిల్ తో కలిసి మారుతినగర్ జెండా చౌరస్తా వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డును తనిఖీ చేశారు. పారిశుధ్య అధికారులు, కార్మికులు పారిశుధ్య పనులు చేపడుతున్న తీరు వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య పనుల నిర్వహణపై కార్మికులకు పలు సూచనలు చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకు రావాలని కార్మికులకు సూచించారు. అనంతరం 7 వ డివిజన్ హౌజింగ్ బోర్డులో కార్పోరేటర్ ఆకుల నందిని ఉదయ్ తో కలిసి పాదయాత్ర ద్వారా వీధుల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. పలు కాలనీల్లో పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేస్తున్న కార్మికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హౌజింగ్ బోర్డులో స్థానికంగా రెండు పార్కులను సందర్శించారు. పార్కులో వాకర్ల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. వాకర్లు మేయర్ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నగర పారిశుద్యాన్ని మరింత



మెరుగు పరిచేందుకు కార్మికులు, అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. కార్మికులు, సిబ్బంది ప్రతి రోజు విధులకు తప్పక హాజరై పరిసరాలను పరిశుభ్రం చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు జవానులు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు స్పందించి వెను వెంటనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు అవసరాలను బట్టి కావల్సిన పనిముట్లు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ల వారిగా స్వచ్ఛ్ ఆటో వాహానాలు ప్రతి ఇంటి నుండి చెత్తను వేరు వేరుగా సేకరించేలా జవానులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉదయం పారిశుధ్య పనులు కొనసాగే సమయంలో జవానులు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, ససూపర్ వైజర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. స్వచ్ఛ్ ఆటోలు, ట్రాక్టర్ వాహానాల ద్వారా చెత్తను ఎప్పటికప్పుడు డీఆర్ సీసీలు, డంపు యార్డుకు తరలించాలన్నారు. సెక్రిగేషన్ ప్రక్రియ ను తప్పక పాటించి డంపు యార్డుకు వెల్లే చెత్తను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి స్వచ్ఛ్ ఆటోలో తడి, పొడి చెత్తకు సంబంధించి పార్టేషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎక్కడ జీవిపి, గార్బేజ్ పాయింట్ల వద్ద చెత్త కనబడకుండ చూడాలని, గార్బేజ్ పాయింట్ల వద్ద చెత్త పడకుండ జవానులు బాధ్యత వహించాలని ఆదేశించారు. డివిజన్లలో కార్మికులను సర్దుబాటు చేస్తూ పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్లలో పార్కులను కూడ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పార్కులలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలన్నారు. వాకర్లు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కుల నిర్వహణ చేపట్టాలన్నారు. డివిజన్ లలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఓపెన్ డ్రైనేజీలు ఉన్న చోట చెత్త, సిల్టును తొలగించి మురుగు నీరు నిలువకుండ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా రెండు లేక మూడు డ్రైనేజీలు ఒకే చోట కలిసే జంక్షన్ వద్ద, కల్వర్టుల వద్ద చెత్త పేరుకు పోకుండ చూడాలని, చెత్త, సిల్టును ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. డివిజన్ లలో పారిశుధ్యం మెరుగ్గా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని, ఆదిశగా పారిశుధ్య అధికారులు, సిబ్బంది, కార్మీకులు పారిశుధ్య పనులు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు కూడ తమ ఆరోగ్యం పట్ల కూడ శ్రద్ద వహించాలని పనులు చేసే సమయంలో నగరపాలక సంస్థ ద్వారా అందించిన ఆఫ్రాన్ లు, చేతులకు గ్లౌజులు, బూట్లు తప్పక ధరించాలన్నారు. తెల్లవారు జామున రోడ్లను శుభ్రపరిచే సమయం కారర్మికులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పారిశుధ్య పనులపై సూపర్ వైజర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు, జవానులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత సమస్యను వెంటనే పరిష్కరించేలా పారిశుధ్య కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు తోట అనిల్, ఆకుల నందిని ఉదయ్, ఎంహెచ్ఓ సుమన్, సానిటేషన్ సూపర్ వైజర్ శ్యామ్ రాజ్, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీధర్, జవానులు, మాజీ కార్పోరేటర్ ఆకుల పద్మప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కె. హైమావతి

### వ్యవసాయ అధికారుల తీరుపై కలెక్టర్ అసహనం ? క్షేత్రస్థాయిలో పర్యవేక్షణకు ఆదేశం సోమవారం నుండి పారదర్శకంగా పంట నమోదు ప్రక్రియ



సిద్ధిపేట, ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి)జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ (రైతు నమోదు) ప్రక్రియ నత్తనడకన సాగడంపై జిల్లా కలెక్టర్ కె. హైమావతి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వ్యవసాయ అధికారులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆమె రిజిస్ట్రీ పురోగతిని సమీక్షించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని, ఇందులో జాప్యం వహించరాదని అధికారులను ఆదేశించారు. డివిజన్ స్థాయిలో ఏడీఏలు, క్లస్టర్ల వారీగా ఏఓలు మరియు ఏఈఓలు ఒక ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ, ఈ ప్రక్రియను నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీల్లో రైతులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి, రిజిస్ట్రీ ప్రాముఖ్యతను వివరించి ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. వచ్చే సోమవారం నుండి ప్రారంభం కానున్న పంట నమోదు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు...

కోరుట్ల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మి నారాయణస్వామి దేవాలయ సప్తమ దశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తేదీ 27 2 2026 ఏకాదశ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి నిత్య ఉపాసన విశ్వక్సేనారాధన పుణ్యాహవాచనం ధ్వజారోహణం సంతానం కొరకై గరుడ ప్రసాదం వితరణ బేరి పూజ గరుడ హోమం యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యుల వైదిక



నిర్వహణలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆలయ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు రమణాచార్యులు వరుణ్ వాసుదేవాచార్యులు నచికేతనాచార్యులు రమణాచార్యులు ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీపెరంబదూరి శ్రీనివాస్ ముత్యాల గంగాధర్ ఇల్లెందుల వెంకట్రాములు పడాల వెంకటేశ్వరరావు కోటగిరి మహేష్ చిలుక గంగాధర్ భూమయ్య సతీష్ రమణ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ్ లక్ష్మి వరం..ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి..

రాయపర్తి వుదయం ప్రతినిధి: పేదింటి ఆడబిడ్డలకి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వరమని పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలోతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి షాది ముబారక్ పథకాల కింద రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హాజరై అనంతరం సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కలిసి లబ్ధిదారులకు 66 మందికి 66,07 656 చెక్కులను అందజేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడమే కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆడపిల్లల వివాహ సమయంలో కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలని వారు సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరేందుకు నిరంతరం శ్రమించాలి...

**పిఎం పోషణ్ తనిఖీ లో భాగంగా కెజిబివి పాఠశాలను సందర్శన...**

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**





జగిత్యాల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) పిఎం పోషణ్ తనిఖీ లో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జగిత్యాల పట్టణంలోని కస్తూర్బా గాంధీ (బాలికల) విద్యాలయం (కేజీబీవీ) ను ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు అందిస్తున్న కామన్ మెనూ ప్రకారం వండుతున్న ఆహారాన్ని పరిశీలించారు వంటగది పరిశుభ్రత ఆహార నాణ్యత నిల్వ విధానాలు తదితర అంశాలను సమీక్షించారు స్టోర్ రూమ్ లో ఉన్న బియ్యం పప్పులు కూరగాయలు ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు అనంతరం 10వ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ పదో తరగతి విద్యార్థుల మెరుగైన ఫలితాల కోసం తీసుకుంటున్న ప్రణాళికలపై అక్కడి స్పెషల్ ఆఫీసర్లు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక తరగతులు రివిజన్ ప్లాన్ మోడల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు మెస్ కమిటీ వ్యవహారాలపై వివరాలు తెలుసుకుని కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని సూచించారు విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న అన్ని వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా పాఠ్యాంశాల్లోని పలు ప్రశ్నలు అడిగి వారి చదువు లక్ష్యాలు ఆశయాల గురించి తెలుసుకుని ప్రోత్సహించారు చదువును ఇష్టంతో చదివి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు విద్యార్థుల ఆరోగ్యం భద్రత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు పిఎం పోషణ్ పథకం లక్ష్యాలకు అనుగుణంగా నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారికి అందుతున్న ఆహారం వసతి సదుపాయాలపై నేరుగా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము తహసీల్దార్ రామ్మోహన్ కెజిబివి ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపిలో చేరిన కోరుట్ల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ వై అనుప్ రావు

**ఎంపీ అరవింద్ జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబు సమక్షంలో బిజెపిలో చేరిక...**

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి క్రియాశీలక సభ్యత్వం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు**

**బిజెపి వివిధ హోదాలు నాయకులు కార్యకర్తలతో భారీ కాన్వాయ్ తో తరలి వెళ్లిన అనూప్ రావు**







కోరుట్ల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వై అనూప్ రావు భారత రాష్ట్ర సమితి పార్టీ వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు శుక్రవారం సుమారు 70 నుంచి 80 కార్లలో భారతీయ జనతా పార్టీకి చెందిన వివిధ హోదాల నాయకులు కార్యకర్తలతో కలిసి హైదరాబాద్ తరలి వెళ్లి హైదరాబాదులోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు నా సమక్షంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి క్రియాశీలక సభ్యత్వాన్ని అందజేశారు ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలో నుంచి సుమారు 350 మంది భారతీయ జనతా పార్టీ వివిధ హోదా నాయకులు కార్యకర్తలు 70 నుంచి 80 కార్లలో కోరుట్ల పట్టణంలో గల అనుప్ రావు ఆస్పత్రి నుండి హైదరాబాద్ కు తరలి వెళ్లి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఇట్టి చేరిక కార్యక్రమం నిర్వహించారు కోరుట్ల మెట్పల్లి ప్రాంతాలకు చెందిన నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లు మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు ప్రజా సేవే లక్ష్యంగా... ప్రత్యక్ష రాజకీయాల్లోకి...కోరుట్ల పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ వై అనూప్ రావు ప్రజా సేవే లక్ష్యంగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్లు కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వై అనూప్ రావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి ప్రజాసేవే లక్ష్యంగా బిజెపిలో చేరినట్లు తెలిపారు కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీతో కలిసి కృషి చేస్తానని ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు ఇకనుంచి తాను ప్రత్యక్షంగా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగా శ్రావణి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి కోరుట్ల నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుప్రజా సేవే లక్ష్యంగా... ప్రత్యక్ష రాజకీయాల్లోకి...

ప్రజా సేవే లక్ష్యంగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్లు కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ వై అనూప్ రావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి ప్రజాసేవే లక్ష్యంగా బిజెపిలో చేరినట్లు తెలిపారు కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం పార్టీతో కలిసి కృషి చేస్తానని ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు ఇకనుంచి తాను ప్రత్యక్షంగా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగా శ్రావణి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి కోరుట్ల నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి...



కోరుట్ల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డులో గల కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయం (కేజిబివి) పాఠశాలను శుక్రవారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజ గౌడ్ ఆకస్మికంగా పరిశీలించారు ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు పుస్తకాన్ని పరిశీలించి హాజరు శాతంపై వివరాలు తెలుసుకున్నారు విద్యార్థులు నియమితంగా తరగతులకు హాజరు కావాలని అధికారులకు సూచించారు విద్యార్థుల విద్యా ప్రగతి బోధన విధానాలపై కూడా సమీక్ష నిర్వహించారు హాస్టల్ లో ఉన్న సదుపాయాలు పరిశుభ్రత తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు అనంతరం పాఠశాల వంటగదిని సందర్శించి మధ్యాహ్న భోజన తయారీ విధానం ఆహార నాణ్యత నిల్వ విధానాలను పరిశీలించారు విద్యార్థులకు పోషకాహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు వంటగది పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని నాణ్యమైన పదార్థాలు మాత్రమే ఉపయోగించాలని సూచించారు పాఠశాల నిర్వహణ సక్రమంగా కొనసాగేందుకు సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు విద్యార్థుల శ్రేయస్సు విద్యా ప్రమాణాల పెంపు కోసం కట్టుబడి పని చేయాలని సూచించారు ఈ పరిశీలనలో మండల తహసీల్దార్ కృష్ణ చైతన్య మండల విద్యాధికారి నరేష్ ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన సమిండ్ల వాణి

**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల ఫిబ్రవరి 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ గా సమిండ్ల వాణి శ్రీనివాస్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విచ్చేశారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ స్పందన ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సమిండ్ల వాణి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ పారిశుధ్యం పచ్చదనం టౌన్ ప్లానింగ్ పట్టణ ప్రధాన సమస్యలపై నూతన పాలకవర్గం దృష్టి సారించాలన్నారు వార్డులో సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు త్వరిత గతిన జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రధాన సమస్యలు బడ్జెట్ కేటాయింపుల పై చర్చించాలని జగిత్యాల పట్టణ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు ఈకార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ జీనత్ పర్వీన్ మున్నా మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం సీనియర్ నాయకులు గట్టు సతీష్ కౌన్సిలర్ లు అధికారులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ బిఆర్ఎస్ కౌన్సిలర్లను సన్మానించిన కె.టి.ఆర్




అలంపూర్ ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ తరఫున అలంపూర్ నియోజకవర్గంలో విజయం సాధించిన కౌన్సిలర్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్‌పైనే ఉందని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని ఆయన విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం, పల్లె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో



రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని కేటీఆర్ ముందుగానే హెచ్చరించారు. పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# బడి పిల్లల కథలకు ఆహ్వానం..

**జిల్లా విద్యశాఖాధికారి రాము**



జగిత్యాల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు కథా రచనలను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె రాము ఒక ప్రకటనలో తెలిపారు శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (టీఎన్జీవో) స్కూల్ ఎడ్యుకేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు కె సుగుణాకర్ కు డీఈవో చేతుల మీదుగా రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీతను ప్రదానం చేశారు అలాగే సుగుణాకర్ చేస్తున్న సేవలను జాతీయ భావనను కొనియాడుతూ డిఈవో ఆర్యుపిపి జిల్లా శాఖ అధ్యక్షులు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తమకు నచ్చిన ఏదైనా ఒక అంశంపై ఒక పేజీకి మించకుండా తెలుగు హిందీ లేదా ఇంగ్లీష్ భాషల్లో కథలు రాసి పంపాలని సూచించారు కథల్లో నైతిక విలువలు మానవతా భావాలు నీతి?నిజాయితీ వంటి అంశాలు ప్రతిఫలించాలని తెలిపారు పాఠశాల స్థాయి లోనే కథా రచన అలవాటు పెంపొందితే భవిష్యత్తులో వారు మంచి రచయితలుగా ఎదగగలరని పేర్కొన్నారు జిల్లాలోని ప్రతి పాఠశాల నుంచి కనీసం ఐదు కథలను తప్పనిసరిగా పంపాలని సూచించారు అందిన కథలను పరిశీలించి ఉత్తమ కథలను ఎంపిక చేసి మార్చి మొదటి వారంలో పుస్తక రూపంలో వెలువరించనున్నట్లు తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం బాల సాహిత్య సృజనకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు కథలను మార్చి 15వ తేదీ లోపు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపాలని సూచించారు వివరాలకు 8985348424 నంబర్‌కు లేదా ఎఎమ్ఓ ఎం చంద్రశేఖర్ రెడ్డిని సంప్రదించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యుపిపి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎనగందుల రాజేంద్రప్రసాద్ గౌరవ అధ్యక్షులు అలకట్టు సత్యనారాయణ వేల్పుల రఘు తదితరులు పాల్గొన్నారు

# వీధి కుక్కలు నివారణకు చర్యలు తీసుకోండి



గద్వాల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి)

గద్వాల్ మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డులలో వీధి కుక్కల దాడులు అధికం అయ్యాయని, వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం 2, 3 వార్డులకు చెందిన ప్రజలు, కాలనీవాసులు గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల్ మున్సిపాలిటి రెండవ వార్డు, మూడవ వార్డుకు చెందిన సురేష్, శ్రీను, నరేష్ లకు చెందిన గేదెలు, మేకపిల్లలను వీధి కుక్కలు దాడి చేసి చంపేయడం జరిగిందన్నారు. ఒక్కో రైతుకు రూ.60,000 అస్తినష్టం జరిగినది తెలిపారు. వీధి కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, కాలనీలో చిన్నారులు ఆడుకోలేక పోతున్నారని, మహిళలు బయటికి వెళ్లాలంటే భయపడుతున్నారని వివరించారు. ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సురేష్, శ్రీను, నరేష్, సూరి, రంజిత్ కుమార్, పాండు, అఖిల్ రెడ్డి, పరమేష్, ధర్మవరం శ్రీనివాస్, రాజు, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా



గద్వాల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి)స్థానిక ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సహకారంతో మేజిక్ బస్ ఇండియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతమైంది. ఈ ఉపాధి వేదికలో మొత్తం 140 మంది విద్యార్థినులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 40 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన అభ్యర్థులకు వెంటనే అపాయింట్మెంట్ ఆర్డర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థినులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని కెరీర్‌లో స్థిరపడాలని ఆకాంక్షించారు. సిపిడిసి మెంబర్ సాయి శామ్ రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు ఇస్మాయిల్, ఫయాజ్, కన్వీనర్ ఎం. సమత ఈ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. భవిష్యత్తులో మరిన్ని ఉపాధి కార్యక్రమాలు నిర్వహిస్తామని కళాశాల యాజమాన్యం ప్రకటించింది.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల ఫిబ్రవరి 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో జగిత్యాల అర్బన్ రూరల్ మండలాలకు చెందిన 42 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 11 లక్షల 70 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తుందని జగిత్యాల జిల్లా విద్య వైద్యానికి కేంద్రంగా మారిందన్నారు 235 కోట్ల తో 400 పడకల నూతన ఆసుపత్రి పనులు జరుగుతున్నాయని 334 మంది వైద్య పోస్టులు మంజూరు అయ్యాయని 170 మంది కి పోస్టింగ్ లు వచ్చాయని 135 మంది విధుల్లో పని చేస్తున్నారన్నారు ఒకప్పుడు 15 మంది వైద్యులు మాత్రమే ఉన్నారని 365 మంది పారామెడికల్ స్టాఫ్ పోస్టులు కూడా మంజూరు అయ్యాయని ప్రైవేట్ ఆసుపత్రులలో 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ వైద్య సేవలు అందిస్తున్నారని ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ కూడా వర్తింప చేయటానికి నిర్ణయం తీసుకున్నారని పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు చాలా ఉపయోగం ఉందని జగిత్యాల నియోజకవర్గంలో 14 పల్లె దవాఖానాలు ఏర్పాటు చేసుకున్నామని మారు మూల ప్రాంతాల్లో సైతం నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని జిల్లాలో అత్యధిక పల్లె దవాఖానలు జగిత్యాలకు మంజూరు అయ్యాయని మెడికల్ కాలేజీ తో మల్టీ స్పెషాలిటీ సేవలు కూడా అందుతాయన్నారు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ అందిస్తానన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి కట్ట రాజేందర్ బొలిశెట్టి గంగారెడ్డి గోడిసెల గంగాధర్ మహేష్ చెరుకు జాన్ మల్లేశం ప్రకాష్ సర్పంచులు ఉప సర్పంచులు మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు